"ఊర్మిళ రాముభద్రుండు
ధారణి నేతకును బుషికిం
దల్లి కి శిశువున్
శ్రీరామ చంద్రుండయ్యెను
దారకమయ్యెను సమస్తధరణీ ప్రజకున్-"
(కల్పవృక్షము)

"ఏమే మనవరాలా, రాత్రే వచ్చాడు పా...మీ ఆయ నింకా కంటబడనే లేదేమే...ఎక్కడేవా దాచేశావా యేమిటి!" అంటూ బోసినవ్వుతో గుమ్మంలో యెదురయింది అమ్మమ్మ.

అప్పుడే పిల్లాడికిపాలిచ్చి పడుకో బెట్టి వచ్చిన ఉషాదేవి నవ్వుతూనే ఏసమాధానం ఇవ్వకుండానే దొడ్డివాకిట్లోకి నడిచేసింది.

తులసి కోటదగ్గరకూర్చుని అక్కయ్యలూ, అమ్మ ఏవో గుసగుసలాడుతున్నారు. తను వెళ్ళేసరికి అందరూ గుప్-చిప్‌గా ఊరుకుని, కూర్చునేందుకు చోటిచ్చారు. ఉషాదేవి మౌనంగా కూర్చుంది.

"ఏమేఅక్కా, బావగారు ఏమన్నారే?"

"అసలు బావకు కోపంవచ్చిందేమో!"

"అతనేం అలాటి వాడు కాడు." అంది పెద్దక్కయ్య, చిన్న సిసింద్రీలనోరు కట్టేస్తూ.

"అబ్బో నీకు బాగా తెలుసనుకుంటాను" అని మూతిత్రిప్పింది సుందరి.

"దానికి తెలీకపోతే నీకేంతెలుస్తుందే?" అని బుగ్గగిల్లింది, దాని ప్రక్కనే ఉన్న జానకాంబ.

"ఒసేవ్, నీకిదే ఆఖరిసారిచెప్పటం... అలా ఎప్పుడూ నాబుగ్గగిల్లకు" అని కోపంగా ప్రక్కకు తిరిగింది.

"ఫో నే దాని మొగుడొచ్చి చేయ్యాల్సిన పని నువ్వుచేస్తే..." అని రెండుబుగ్గలూ నొక్కిపెట్టింది అమ్మమ్మ.

"ఫో...అమ్మమ్మా...నువ్వెప్పుడూ యింతే. నేనసలు పెళ్ళేచేసుకోను" అని లేవబోయింది, అయిష్టంగానే.

"అంతే నే చెల్లీ...ఏమయినా సరే మనిద్దరం పెళ్ళిచేసుకోవద్దు. బావచెప్పాడు. ఉపనిషత్తుల్లోకూడా ఉన్నారుట పెళ్ళికాని పిల్లలు" అని గంభీరంగా కూర్చుంది.

అమ్మమ్మా, చెల్లాయిలూ చుట్టూ నాకేసి తలోమాటా విసిరేసరికి జ్వాలాతోరణంనాడు చీకటి జ్వాలల మధ్య చిక్కుకుపోయినట్లని పించింది.

అసలే ఆయనతో మాట్లాటానికి సిగ్గగా ఉంది. ఆయన రానిక్రితం క్షణంవరకూ ఎన్నెన్ని అనుకుందో...

అస్సలు పురుడొచ్చిందని తెలీగానే రెక్కలు కట్టుకువచ్చి వాల్తారను కుంది. అలా జరక్కపోగా, రావటంలేదని వ్రాసిన ఉత్తరంలో కూడా ఆయన ముక్తసరిగా "ఏప్రియల్ పన్నెండువరకు ఊపిరి తీసికోనేందుకు కూడా తీరికలేదు" అనే సరికి గుండె గుభిల్లుమంది. ఈ ఆనందం ఆయనతో సమంగా పంచుకుని అనుభవించగల వారెవరున్నారు. ఆయనే అనేవారు. "అస్సలు జీవితంలో భార్య అనేది దుఃఖంలో భాగం పంచుకునేందుకు కాదు,

ఉషశ్రీ

అది ఏ స్నేహితుడయినా పంచుకుంటాడు. పైగా ప్రపంచం దుఃఖానికి సానుభూతి ప్రకటించటానికి ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుంది. కొందరు "మొసలి కన్నీరు" విడిచినా కొందరయినా ఆత్మతో అనుబంధం కలిగించుకుని యేడుస్తారు. అధికమైన ఆనందం కలిగినప్పుడు అందులో భాగస్థుడు కౌగలిగినవాడే స్నేహితుడు. ఆ విషయంలోనే స్నేహితుడికంటె మరికొంత అనుభవించగలుగుతుంది భార్య. మొగుడూ-పెళ్లాల బంధం అందుకు."

ఈవాక్యాలు పెళ్లినాడు ఆయన డైరీలో వ్రాసుకున్నారు. అవే నిన్నరాత్రి చూపించి:

"నీకిది జ్ఞాపకం ఉందా...అయితే నువ్వో ప్రశ్న అడగవచ్చు. 'ఈ విషయం యింత గాఢంగా తెలిసి ఉండి కూడా మీ రెందుకు రాలేదూ, అని. బాబూరావూ, గోపాలం నన్ను రెచ్చగొట్టి ఆ పేపసారనీ-గోవిందరాజూ, భద్రం కలిసి తంతు సాగించారనీ అనుకుంటున్నావు. అదికాదసలు కారణం. నేను ఆరోజునే వచ్చేస్తే నీసంతోషం అంతా ఆ పూటతోనే ఆఖరు. ఇప్పుడు చూశావా! ఆ క్షణంలో కంటె ఎంత అధికంగా సంతోషంగా ఉన్నదో..."

అని చిబుకం పైకెత్తుతూంటే ఉక్కిరిబిక్కిరయిపోయేంత ఆనందం కలిగింది. ఆ ఊహ కలిగినా పులకలే ఎత్తుతూ ఉన్నది. ఏమిటో అంత సంతోషం. పెళ్ళినాడూ గుండె గుబగుబలాడింది. శోభనంనాటిరాత్రి నడుంమీదనుంచి చెయ్యిరానిచ్చి రెండు చేతులతోనూ పాదివి పట్టుకున్నప్పుడూ, పెదవి అందుకుంటూన్నప్పుడూ కలిగింది కానీ బిడ్డను చంక కెత్తుకున్నప్పుడు మాత్రం ఈ లోకానికి అతీతమయిన సంతోషం, అవాఙ్మానస గోచరమయినది కలిగింది. అదే బ్రహ్మానంద సహోదరానుభూతిఅయి ఉంటుందనిపించింది ఉషాదేవికి. అందుకే స్త్రీకి మాతృత్వం అంటే అంత కాంక్ష యేమో...

ఆలోచించుకుంటూ కూర్చున్న ఉషాదేవికి చుట్టూరా చెల్లాయిలూ, అమ్మా, అమ్మమ్మా ఉన్న స్పృహే లేదు. ఏమిటో ఊహాలు దొర్లిపోతున్నవి. అంతూ పొంతూ లేకుండా సాగుతున్నదామె మనోమందాకినీ స్రవంతి.

అప్పుడే వాడి చదువూ-సంధ్యా నడిచిపోయినవి. అచ్చుపోసినట్టు వాడూ తనలాగే ఉంటాడుకనక మాంచి పరికిణీలూ, గౌనులూ తొడిగి 'అమ్మాయీ' అనిపిలవాలి. కొత్తవాళ్ళెవరొచ్చినా అమ్మాయనే అనుకోవాలి. భోజనాలకు కూర్చున్నప్పుడు మాత్రం వాళ్ళు తెల్లబోయి, పెల్లనవ్వు నవ్వాలి.

అనుకోకుండానే ఆమెకు నవ్వొచ్చింది. "మళ్ళీ పిల్లకోసం కలగంటున్నట్టుంది మనవరాలు," అని ముసిముసి నవ్వులు నవ్వింది అమ్మమ్మ.

"నువ్వెప్పుడూ అంతే అమ్మమ్మా," అని జువ్వలా లేచింది పెద్దచెల్లి.

"అసలు అమ్మమ్మకి పనేంలేదు," అని చీదరించుకుంది సిసింద్రీలా ఆఖరు చెల్లెలు.

"ఓయమ్మా! ఇలా కబుర్లు చెప్పినవాళ్ళే మొగుణ్ణి చెంగుకి కట్టుకు తిరుగుతారు. ఈ కళ్ళతో చూడకపోతానా యేమిటి...ఈ సిసింద్రీపుండ ఏడాదికి ఇద్దర్ని కనకపోతే. ఒళ్ళోపిల్లకి అయిదోనెలా, తల్లికి మూడో

నెలానూ..." అన్నది అమ్మమ్మ.

"అదికాదమ్మమ్మా...తల్లికి అయిదో నెలా, పిల్లాడికి మూడో నెలానూ," అన్నాడు పెద్దమేనల్లుడు కాఫీ తాగుతూ వచ్చి.

"అంతేరా నాయనా...నీ తల్లికడుపు చల్లగా వజ్రంలాంటి మాట చెప్పావు!" అని మెటికలు విరిచింది అమ్మమ్మ.

"అక్కా, బావకు కాఫీ ఇచ్చావే," అని విసవిస వంటింటివైపు నడిచి చెంగు బొడ్డులో దోపింది చెల్లాయి.

"ఇంతకీ అత్తా, నామకరణం విషయం ఎంతవరకు వచ్చిందో," అన్నాడు కాఫీ గ్లాసు కింద పెడుతూ.

"దానికేం తెలుస్తుందిరా, ఆయనుండగానూ?" అని అడ్డుపలికింది అమ్మ.

ఆవిడకూ తెలుసుకోవాలనే ఉంది.

అసలావిడ అభిప్రాయం ప్రకారం చేయాలంటే అది పది పురుషాంతరాలు వెనకా - ముందూ కలుస్తుంది. అనంతకోటి నామాలూ కాకపోయినా కేశవా దగ్గర్నుంచి శ్రీకృష్ణాయనమః వరకూ మధ్య మధ్య మరి కొన్ని గ్రామదేవతల పేర్లతో ఓ తావు నిండుతుంది. అందుకే ఆవిడ కాగితం మీద వ్రాయించి పెట్టుకుంది.

"ఏమే అక్కా, బావగారేమన్నారే?" అని చెవికొరికింది. చిన్న చెల్లాయి.

"ఏవిఁటే, దానికేవన్నా చెవుడా ఏమిటే అదేదో పైకే అనరాదుటే?" అన్నది అమ్మమ్మ మహాకుతూహలంతో.

"నువ్వూరుకో అమ్మమ్మా...రామా...కృష్ణా...అంటూ కూర్చోక" అని ఎదురు తిరిగిన సిసింద్రీలా చీదిపారేసింది, బుల్లిది.

★ అభిధ ★

"అడేమిటే...పెద్దదాన్ని పట్టుకు అలా ఔనేస్తారూ..." అని సాగదీసుకుంది అక్కయ్య.

"అక్కా, బావ కాఫీ తాగడుటే" అంటూ గ్లాసు పొందిగ్గా పట్టుకువచ్చి నిలబడింది.

నిజంగా బావ త్రాగనన్నప్పుడున్న కళ దాని ముఖంలో లేదు. లేదు సరికదా గ్లాసు పట్టుకున్న విధానంలోనే గ్లాసు ఖాళీ అయినట్టు - కాస్తపూహిస్తే తెలిసేలా ఉంది.

పైగా దానిముఖంలో పొంగుతూన్న నవ్వు చెపుతున్నది అసలు విషయాన్ని.

"పోనేవే, ఇలా యిచ్చేయ్ నేనే తాగేస్తాను" అంది చెల్లి.

"ఇప్పుడు వస్తానే" అంటూ అందరి ఆశనూ నిరాశచేసి కదిలింది ఉషాదేవి.

"అబ్బో, అంతా గొప్ప" అంటూ కళ్లు గిరగిరా త్రిప్పింది బుల్లిది.

"అలాగేలే - ఇంకా నయం కాదూ... నువ్వసలు మొగుడి పక్కలోంచి కదుల్తావేమో చూస్తా..."నంటూ అమ్మమ్మ నూతి పళ్ళెంపైపు నడిచింది.

"ఏమోనమ్మా నాకేమీ పాలుపోవటం లేదు. ఇంతకూ అసలుపేరేం పెడతారో" అనుకుంటూ, చెంగుతో ముఖం ఒత్తుకుని లేచింది, అమ్మ.

2

"నాతో చెప్పవ్ బావా...ఏం పేరెడతావోః" అంది ఆ వార్తను తనే ప్రథమంగా ప్రసారంచేసే కీర్తిని దక్కించుకోవాలనే విలేఖరి మనస్సుతో, మరదలు.

నవ్వాడతను.

అతను నవ్వటంలో ఒక సొగసు.

ఆ సొగసులో ఎదుటివాళ్ళ మనస్సు కూడా శ్రుతి కలుపుకుంటుంది. అలా నవ్వినప్పుడు అతను సమాధానం యిచ్చే సంకల్పంలో లేడని యెదుటి వాళ్లందరకూ తెలీదు కానీ...ఎరిగిన వాళ్ళకు తెలీకపోదు.

"ఆ నవ్వే వద్దన్నాను." అంది, చాటుగా నిలబడ్డ చిన్న మరదలు.

"అలా అనకపోతే నువ్వుకూడా నేర్చుకోరాదుటే," అని చటుక్కున దాని బుగ్గ గిల్లాడు.

తుర్రుమంది మరదలు.

ప్రశ్నించిన బుల్లిమాత్రం తలుపుసానుకునే నిలబడి ఉంది.

అయితే దానికి సమాధానంకంటె అలా సంభాషణ పెంచటమే సరదా అని అతనికి తెలుసునని దానికి తెలుసు.

గడపదాటుతూ దాని బుగ్గమీద చెయ్యి వెయ్యబోయి తల ప్రక్కకు తిరగగా, జడ మెడ చుట్టూ విసిరి వెళ్లి కుర్చీలో కూర్చున్నాడు.

"ఛా బావా...అంతేనేమిటోః" అని రెచ్చగొట్టినట్టు పలికీ సరికి, గుండె గుబగుబలాడి ఓ—క్క అంగలో దగ్గరగా వచ్చి బుగ్గమీదనే పెదవులుంచినంత పనిచేశాడు. కానీ, మెదడులో ఏ మూలనో యిరుక్కున్న జ్ఞానం ప్రకోపించి ఛరాలున దాన్ని గదిలోంచి దాటించేసింది.

సరిగ్గా అదే సమయానికి చంటిపిల్లకు తలంటిపోసి పాలిస్తూ వస్తూన్న అక్కయ్యను గుమ్మంలో నిలబెట్టి.

"ఏం పేరేః" అంది.

"ఏమో నువ్వే అడుగు...నా తరవాయి నీకూ!" అని కోరగా చూచి నవ్వింది.

"మరిదేం అలాంటివాడు కాదులే. ఏమోయ్ అంతేనాః" ఒక్కొక్కళ్ళకొక్కలా ఉంటుంది. మీ దృష్టిలో నా అంతమంచి వాడు లేడు. దాని దృష్టిలో నా అంత సరదా అయిన వాడు లేడు. మా ఆవిడగా ఉన్న మీ చెల్లాయి దృషిలో నా అంత కోపిష్టి లేడు" అని సిగరెట్ ముట్టించాడు.

"మూడేళ్ళనుంచి చూస్తున్నాను కానీ, భగవంతుడడిగినా బావసలక్షణంగా సమాధానం చెప్పడు," అని పైట చెంగు సరిజేసికొని చిలిపిగా వెక్కిరించింది, అక్కయ్య చూడకుండా.

"లక్షణంగా చెప్పేస్తే కథసాగవద్దుటేః"

"అంతేలే...నీకు కథ పెరగటం కోసం మేం దొరికాం!"

"నువ్వు కాకపోతే మరో సిసింద్రీ... అయినా ఒకటిలే..."

"ఏమిటో ఆ ఒకటిః" ఒయ్యారంగా పెదవులు తిప్పతూ కన్ను లాడించింది.

"చెప్పనా ... చెప్పెయ్యనా ... చెప్తున్నా...చెప్పేస్తున్నా"అని గోడమూలకోడులో కాలుపెట్టాడు.

"అంతేనా...రెండూ యిచ్చేస్తే..."

"నువ్విస్తే ఎంత బావుంటుందో!" అని గుటకేసి చప్పరించాడు.

"ఒసేచెల్లీ...ఇక్కడ నిలబడి ఖబుర్లు చెప్పకపోతే..."

"నేనేంపని చెయ్యలేనే, కష్టపడి కన్న దానివి కావలసినవేవో చూసుకోలేవాః"

"మూ బాగా అడిగావే!"

"సరిపోయింది బావా మరదళ్ళకు. చూడవే అక్కా దీన్ని, ఎలా ఎక్కిరిపిస్తోందో," అంది ఉషాదేవి కాళ్ళుజాపుకు కూర్చుని పిల్లాణ్ణి పొత్తిళ్ళలో ఉంచుకుంటూ.

"నీకన్న బావే నయం ఎంచక్కా ఉడుక్కోడు."

"తినిపించు...ఇంకాస్త గడ్డి తినిపించవే"

(55- వ పేజీ చూడండి)

మూత్రంలో చక్కెర పోతున్నదా?

మూత్రంలో చక్కెరపోవడం చాలా ప్రమాదకరం. అతి క్లిష్టమైన వ్యాధి శరీరంలో పాతుకొనిపోయి, బలపడి క్రమేపి రోగిని మృత్యువాత పెడుతుంది. ఈ వ్యాధి తగిలిన రోగుల సంఖ్య రోజుకు రోజు వృద్ధియగుచున్నది ఈ రోగ లక్షణాలు ఏవంటే. అమిత దాహం, ఆకలి, తరచుగా మూత్రవిసర్జనం, మూత్రంలో చక్కెర, మొదలైనవి. ఈ జబ్బు కనపడిన తరువాత వెంటనే దానికి చికిత్సచేయక పోయేటట్లయితే, రాచపుండు, వ్రణములు, కంటిపొర, అతిసారం, శరీరమంతా నొప్పులు, కీళ్ళవాతం, రక్తపోటు, క్షయ, బరువు తగ్గుదల, అతి ప్రమాదకరమైన తదితర వ్యాధులు బయలుదేరుతవి. "వీనస్ చారమ్" బిళ్ళలు పూర్వకాలంనాటి యూనాని వైద్యశాస్త్రం ప్రకారం తయారుచేయబడ్డవి. ఇందులో అరుదైన వనమూలికలు, సారములు చేర్చబడినవి. ఇవి వెంటనే గుణమిచ్చి పై లక్షణాలను పారద్రోలుతవి. "వీనస్ చారమ్" బిళ్ళలుకొని వాడి వేలాది మంది మృత్యుముఖం నుంచి తప్పించుకొన్నారు. మూత్రంలో చక్కెర, తరచుగా మూత్ర విసర్జనం, ఈ చికిత్స మొదలుపెట్టిన 2 వ లేదా 3 వ రోజునుంచే తగ్గుముఖం పడతవి, కొన్ని రోజులకే మీకు స్వస్థత కలుగుతుంది. "వీనస్ చారమ్" ఎక్కువ ఖరీదుకాదు. నిరపాయమైనది. సేవించడం సులభం. ప్రత్యేకపత్య నిర్బంధములులేవు. అడిగిన వారికి పూర్తివివరాలు ఇంగ్లీషులో పంపబడతవి. 50 బిళ్ళల డబ్బీ ఖరీదు రు. 6-12-0 ప్యాకింగు పోస్టేజి ఉచితం.

వివరములకు :

వీనస్ రీసర్చి లేబరేటరి, (A. P. W.)

పో. బా. నం. 587. కలకత్తా.

నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది. మేహము, నిక్షాత, నిస్సత్తువ వగైరా హరించి. బలము రక్తవృద్ధికల్గించును. 20 తు. డబ్బీ రు. 3-4-0. పోస్టేజి రు.1-1-0.

పి. వి. ఎ. అండ్ కంపెనీ, (ఆయుర్వేద సమాజం పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా.

అభిధ

(22వ పేజీ తరువాయి)

"నీకోసమే వేయించాను రెండుకోట్లు!" అంది, కొత్తబట్టలు తెచ్చి పెట్టెలో పెడుతూన్న చిన్న మరదలు.

"అదేమిటే మీ నాన్న నాలుగుబళ్ళు తెప్పిస్తే పరకా మిగిల్చావు కాదుటా!" అని గడప దాటాడు.

అందరూ వసారాలోకి వెళ్ళిపోయారు, పెద్దకంఠం వినిపించేసరికి.

ఉషాదేవి నెమ్మదిగా లేచి, పిల్లాణ్ణి భర్తకందించి నడికట్టు సరిజేసుకుంది.

అతను పొందిగ్గా అందుకుని బహు సున్నితంగా ముద్దాడి భార్య కందించాడు.

పిల్లాణ్ణి భర్త చేతుల్లోంచి అందుకుని పైట చెంగు చాటుచేసి పాలిస్తూన్న ఉషాదేవి కన్నులు గర్వంతో మెరిసిపోయి సిగ్గుతో వ్రాలిపోయాయి. అతని వైపు ఆమె నేరుగా చూడలేక పోయింది. ఏదో తెలీని లజ్జ ఆమెను కౌగిలించుకుని ముద్దాడుతున్నది. భర్త వైపు చూడాలని గుండె గుసగుసలాడుతుంది, మనస్సు మరీ మరీ వెనక్కు లాగేస్తుంది. ఆయన చేతుల్లో పసిబిడ్డనుంచి ఎదురుగా నిలబడి ఏమేమో మాట్లాడాలని కోరిక. కోరిక కోరకం వికసించదు. వికసించని మొగ్గమీద తుషారబిందువులు పడి పులకించి తులికిస్తున్నవి.

అతను రెండు మూడు క్షణాలు నిశ్శబ్దంగా నిలబడి:

"అయితే ఈ పూట నామకరణం చేసెయ్యొ లేమిటే?" అన్నాడు చిబుకం పుణుకుతూ.

"ఏమో నాకేం తెలుసూ?" అని-ఉయ్యాలలో రబ్బరుగుడ్డ సరిజేసి నిద్రపోయే 'కన్నతండ్రి'ని బజ్జో బెట్టి, బొడ్డుమీద గుడ్డకప్పింది కొత్త బాలెంతరాలు.

"ఏం తెలుసునో మరి?" ఉయ్యాల గొలుసు పుచ్చుకు నిలబడి అడిగాడు.

"నా కేమీ తెలీదని మీ రే అన్నారుగా?"

"ఏమీ తెలీకుండానే బియ్యే ప్యాసయి, పిల్లాణ్ని కన్నావేం? అంటూండగా గది లోంచి ఉడాయించేసింది, శోభనం నాడు తెల్లవారుతూండగా తల్లి పిలుపు విన్న పిల్లలా-ఉషాదేవి.

ఒక్క నవ్వు విసిరాడతను.

అతను అలాగే నిలబడి ఆలోచిస్తున్నాడు నిద్రపోతున్న పసివాడు నవ్వుతున్నాడు. వాడి నవ్వు అతని హృదయానికి చక్కిలిగిలి పెట్టింది. బుగ్గమీద చెయ్యేశాడు-ఉలిక్కి పడ్డాడు పిల్లాడు. ఖంగారుపడి వెనక్కు తగ్గాడు.

ఎంతసేపు ఆలోచించినా అతనికి అందమయిన పేరు దొరకలేదు, దొరికిన పేరులో ఏదో పరుషాక్షరం గోచరిస్తున్నది. అన్నీ చరశాలే అయినా మరీ మొత్తగా ఉన్నట్టే అనిపిస్తోంది పది పదిహేను మంది స్నేహితుల పిల్లలకు నిమిషాల మీద నామకరణోత్సవం జరిపించిన తను తన కొడుక్కి పేరు పెట్టవలసి వచ్చే సరికి భువనభవనం అంతా కదలించాల్సి వస్తూన్నది.

చిత్రంగా నవ్వుకున్నాడు.

తన కోసమే అయినా పైకి వెలువడిన నవ్వు విని అప్పుడే గది ప్రక్క గదిలోకి అద్దం కోసం వచ్చిన మరదలు:

"ఏం మురిసి పోతున్నావోయ్ బావా, అంతా నీ గొప్పే అనుకుంటున్నావ్?" అంది-దానిమాట ఎంతశిరీషకుసుమపేశలంగా ఉందో, ఆమాటలోని ధ్వని అంత క్రొవ్వాడి శరంలానూ అతని గుండెలోకి నడిచింది.

ఆడదానికి ఎంత అహంకారం! ఎటువంటి నిరసన? ఒక్క బిడ్డనుకనే సరికి ఎంతటి స్వామ్యం వస్తుందీ!!

తన వెర్రి ఆలోచనకు తనే నవ్వుకుంటూ:

"ఏమే...ముంజలు కొట్టి స్తానని మీ అక్కయ్యచేత ఉత్తరం వ్రాయించావు కదా?" అన్నాడు అనవసర ప్రసంగానికి అంకురార్పణచేస్తూ.

"చాల్లే—అలాటి అబద్దాలాడితే అరడజను మంది పుడతారు ఆడపిల్లలు..."

"నీ లాటి వాళ్ళేనా?"

"పోదూ...దానికేం కాని బావా...... చెప్పవూ ఏం పేరు పెడతావో?" అని గునిసింది గడపలో నిలబడి కుంకుమ చుక్క సరిజేసికొంటూ.

"నీ పేరెట్టనా?" అని బుగ్గమీద చిటిక వేసేంతలో తుర్రుమంది.

అంతలోనే మళ్ళీ వచ్చి:

"ఊరికే అంటావు కానీ పెడతావా! ఏమిటే?"

"నువ్వడిగితే పెట్టనన్నానా? ఎదీ నీ బుగ్గ యిలా పెట్టి అడుగూ?"......అని కదలబోయాడు.

ఆ కర్ణాంతం సంధించి విడిచిన బాణంలా దూసుకుపోయింది.

పై మీది తువ్వాల్ తో ముఖం ఒత్తుకుంటూ వీధివైపు అడుగులు వేశాడు.

ఎదురుగా వచ్చాడు పోస్టుమాన్!

వస్తూనే టెలిగ్రాం అందిచ్చాడు.

ఆతురతతో విప్పిచూశాడు.

"మీ కళ్యాణికి నా శుభాకాంక్షలు!" చదువుతూనే దొడ్డి వాకిట్లోకి నడిచి భార్య చేతిలో ఉంచాడు.

వచ్చీరాని అక్షరజ్ఞానంతో కూడ బలుక్కుని:

'కళ్యాణి'

అని చప్పట్లు కొడుతూ, జారిపోయే పైటకూడా సరిజేసుకోకుండా అందరికీ వార్త అందజేసింది మరదలు. ★

యువతి నేత్రాలు రెండున్ను
రెండు దివ్యజ్యోతులు

"ఐటెక్స్" ఆ జ్యోతుల కాంతి మరింత ప్రకాశవంతము చేస్తుంది - "ఐటెక్స్" ఓషధులచే తయారు చేయబడినది. నేత్రములకు చల్లదనము నిచ్చును, పిల్లలు, పెద్దలు నిర్భీతిగా వాడతగింది. 'అరవిందబిందీ' కుంకుమబొట్టు అందమునకు వాడండి గులాబీ, ఆకుపచ్చ, వూదా, కెంపు, పచ్చ, నలుపు ఆరు ఆకర్షణీయమైన రంగులలో ముఖపద్మము నలంకరింప సంసిద్ధంగా నున్నవి.

పెద్ద స్టోర్సు లన్నింటిలో లభించును. నకిలీల చూచి, మోసపోవద్దు.

Manufactured & Distributed by
ARAVIND LABORATORIES,
Arcot Road — Madras-26.